విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 14 నవంబరు 2025 8 పేజీలు

ఎస్‌సి గ్రామాల పరిశుభ్రతకు..

ఈ-ఆటోలు పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలోని ఎస్‌సి గ్రామాల పరిశుభ్రతను మెరుగుపరచడం, శానిటేషన్ కార్యక్రమాలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ-ఆటోలను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ గురువారం తిరుపతి కలెక్టరేట్ ఆవరణలో ఈ-ఆటోలను పంపిణీ చేశా రు. సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో కలెక్టర్

2 లో

కళత్తూరు సమస్యను

రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్తాం

- అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

విశాలాంధ్ర - తిరుపతి : కళత్తూరు బాధితులను ఆదుకోవడంలో పునరావాసం కల్పించడంలో సరైన పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం లేదని ఉపన్యాసకులు తెలిపారు. ఇంచార్జ్ మంత్రిగాని కళ్యాణ్ కానీ పరామర్శించ కపోవడం శోచనీయం. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం పరిహారం అనురావాసం కల్పించాలని తీర్మానించారు. 14వ తేదీ జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరుగు తుందని తెలిపారు. ఆర్.పి.ఐ దక్షిణ భారత అధ్యక్షులు పి అంజ య్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వందవాస నాగరాజు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంభూపాల్ రెడ్డి అమాద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరు గట్టు నగేష్ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జై చంద్ర సిపిఐ ఎంఎల్ నగర కార్యదర్శి పి వెంకటరత్నం రిటైర్డ్ ఆర్డిఓ సరస్వతమ్మ ఆనాటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద మామల కోటయ్య, విసికె అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ నాయ కులు ప్రభాకర్ ప్రజాసంఘాల నాయకులు జై చంద్ర సాయి లక్ష్మి శ్రీనివాసులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాదాల తయారీకి మరింత...

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

- రైస్ మిల్లర్లతో సమావేశంలో టీటీడీ అదనపు ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని అన్న ప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి రైస్ మిల్లర్లను కోరారు.పద్మావతి విశ్రాంతి గృహంలోని సమావేశ మందిరంలో ఆయన గురువారం రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.సమావేశంలోని ముఖ్యాంశాలుఏపీ, తెలంగాణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ పర్యవేక్షణలో నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా టీటీడీకి బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు. తద్వారా టీటీడీకి మరింత రుచికరమైన అన్న ప్రసాదాలు అందించేందుకు అవకాశం. బియ్యం శాంపిల్ ను తీసుకుని ఉడికించిన తర్వాత క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే అన్న ప్రసాద వినియోగానికి అనుమతించాలని సంబంధిత అధికారులకు ఆదేశం. రైస్ మిల్లర్లు బియ్యం సరఫరాపై నెలవారీ షెడ్యూల్ టీటీడీ అధికారులకు అందజేయాలి. తద్వారా అధికారులు భక్తుల అవసరాల మేరకు ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం.టీటీడీలో ప్రతిరోజూ తిరుమల, తిరుచానూరుతో పాటు ఇతర స్థానిక ఆలయాల్లో ప్రసాదాల తయారీకి 20 వేల కేజీల బియ్యం వినియోగం. టీటీడీకి 60:40 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణ నుండి రైస్ మిల్లర్ల బియ్యం సరఫరా.ప్రతినెలా రైస్ మిల్లర్లతో వర్చువల్ సమావేశం, మూడు నెలలకు ఒకసారి నేరుగా సమావేశం నిర్వహించాలని అధికారులకు ఆదేశం.శ్రీవారి సేవకుల ద్వారా ఇకపై ప్రతి నెలా అన్న ప్రసాదం నాణ్యతపై సర్వే. భక్తుల అభిప్రాయాలను అనుసరించి బియ్యం నాణ్యత పెంచేలా చర్యలు.టీటీడీలో కోల్డ్ స్టోరేజ్ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్రైస్ మిల్లర్లతో సమావేశం అనంతరం గుబ్బా కోల్డ్ స్టోరేజ్ ఇన్ ఫ్రా సంస్థ ప్రతినిధులు టీటీడీ లోని కోల్డ్ స్టోరేజ్ విభాగం ఆధ్వ కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాన్ని అభివృద్ధి చేసే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై అధ్యయనం చేయడంతో పాటు స్టేట్ వేర్ హౌజ్ కార్పోరేషన్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, సీఎఫ్టీఆర్ఐ సహకారంతో టీటీడీలో సరుకుల నిల్వపై మరింత మెరుగైన సౌకర్యాలు రూప కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వేర్ హౌజ్ డిప్యూటీ ఈవో పద్మావతి, ప్రొక్యూర్ మెంట్ విభాగాధిపతి ఉమా శంకర్, శ్రీవారి ఆలయ పోటు ఏఈవో మునిరత్నం, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో 164 కొత్త పోలింగ్ కేంద్రాల

ప్రతిపాదనలు సిద్ధం

- ప్రత్యేక ఇంటెన్సివ్ పునర్విమర్శ 2025లో భాగంగా చర్యలు
- కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ పునర్విమర్శ 2025లో భాగంగా, 1200 మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 38 పోలింగ్ కేంద్రాల ప్రాంతాల మార్పు, 9 పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, 164 కొత్త పోలింగ్ కేంద్రాల గుర్తింపు, 44 పోలింగ్ కేంద్రాల విలీనం జరగనున్నాయి. ఈ మార్పుల వల్ల జిల్లాలో

2 లో

డిసెంబరు నెలలో

వేలాది మంది మామిడి రైతులతో

కలెక్టర్ ఆఫీస్ ముట్టడి

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు ఎస్టియు ఆఫీసు నందు మామిడి రైతు సంఘం కార్యవర్గ సమావేశం మునీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావే శాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు మునీశ్వర్ రెడ్డి బంగారు మురళి మాట్లా డుతూ మామిడి రైతులకు గుజ్జు పరిశ్ర మలు 8 రూపాయల లెక్కన చెల్లించా ల్సిన బకా యిలు వెంటనే

2 లో

ఈ-ఆటోలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి) పాల్గొని గ్రామాల చెత్త సేకరణకు గ్రీన్ అంబాసిడర్లను నియమించి ఈ-ఆటోలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ప్రభుత్వం సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజీవై) పథకం కింద మన జిల్లాలో 221 గ్రామాలు ఎంపికయ్యాయి. ఎస్సి గ్రామాలు అభివృద్ధిలో ముందుండేలా, పరిశుభ్రత, శానిటేషన్, త్రాగు నీరు, ఆరోగ్యం, విద్య, స్కిల్ డెవలప్మెంట్, డిజిటల్ ఇంక్లూషన్ అంశాలలో పురోగతి సాధించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా సెంట్రల్ గ్రాంట్ లభిస్తుందని, అందులో భాగంగా నేడు జిల్లాలోని 20 ఎస్సి గ్రామాలకు ఈ-ఆటోలను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాంశీ, జిల్లా పరిషత్ సీఈఓ రవినాయుడు, డిపిఓ సుశీలాదేవి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) పోలింగ్ కేంద్రాల సంఖ్య 2141 నుండి 2261కి పెరుగు తుందని వివరించారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పాదనలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, డీఆర్ఓ నరసింహులు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు రోజ్మాండ్, సుధా రాణి, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గాల తహసీల్దార్లు, అలాగే గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆఫీస్ ముట్టడి

(మొదటి పేజీ తరువాయి) చెల్లించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలా చర్యలు తీసుకోని పక్షంలో డిసెంబర్ నెలనందు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యా లయాన్ని. ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో వేలాదిమంది మామిడి రైతులతో ముట్టడి చేయాలని ఈ దినం సమావేశంలో తీర్మానించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలని లెక్క చేయని గుజ్జు పరిశ్రమలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోదని మండిపడ్డారు.. ప్రభుత్వం 40 వేల మంది మామిడి రైతుల పక్షమా లేక 40 గుజ్జు పరిశ్రమల పక్షమా తేల్చుకోవాలన్నారు. ప్రభుత్వం 8 రూపాయలు గుజ్జు పరిశ్రమలు మామిడి రైతులకు ఇవ్వాలని ఆర్డర్ వేసిన తర్వాత. ఇవ్వని గుజ్జు పరిశ్రమలపై చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనంగా భావించాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ పొందేటందులో.ర్యాంపులు తప్పుడు తూకాలతో తప్పుడు లెక్కలు సృష్టించాయని. అవి లెక్క తేలక అధికారులు తలలు పట్టుకున్నారని ఈ విధానాన్ని గమనిస్తే మామిడి రైతుల ముసుగులో దళారులు. ర్యాంపు యజమానులు. ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తున్నారని, రైతులకు అందాల్సిన గిట్టుబాటు ధర దొంగల పరమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు హేమలత, సంజీవరెడ్డి, మునిరత్నం నాయుడు, ఉమాపతి నాయుడు, బెల్లంకొండ శ్రీనివాసులు, భారతమ్మ, మోహన్ రెడ్డి, సందీప్, జయదేవయ్య, చంగల్రాయ రెడ్డి, వెంకటాచలం నాయుడు, త్యాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

- నవంబర్ 15న పిచ్చాటూరు ఎంకేటి మహల్‌లో మెగా జాబ్ మేళా

- 15 కంపెనీల్లో 750కి పైగా ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం పెద్ద ఎత్తున ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డిసి), ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్ ఆధ్వర్యంలో నవంబర్ 15 శనివారం ఉదయం 8 గంటల నుంచి సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు లోని ఎం.కె.టి మహల్ లో జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను గురువారం కలెక్టర్ ఆవిష్కరించారు.ఎ ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్.., జిల్లాలోని చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం శ్రీ సిటీ, మేనకూరు సెజ్, ఈఎంసీ క్లస్టర్, తిరుపతి మరియు చెన్నై ప్రాంతాల్లోని 15 బహుళజాతి కంపెనీలలో 750కి పైగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు జరుగనున్నాయి. ఐదో తరగతి నుంచి పీజీ వరకు అర్హత ఉన్న వారు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరవ్వదలచిన వారు ఆధార్ ఓటిపి ద్వారా ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకుని, తమ ప్రొఫైల్‌లో లాగిన్ అయి కంపెనీలకు అప్లై చేసి అడ్మిట్ కార్డుతో రావాల న్నారు. రిజిస్ట్రేషన్ లింక్: https://naipunyam.ap.gov.in/user-registration నవంబర్ 14 చివరి తేదీ అని, మరిన్ని వివరాలకు 9440374535, 9988853335 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం, జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఏ. గణేష్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ యు. దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు

: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ , నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్, షి డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ లు రోజ్మాండ్, సుధా రాణి, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, నియోజక వర్గాల తాసిల్దార్లు, జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల సరళీకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా ఎస్ వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో 38 పోలింగ్ కేంద్రాలలో ప్రాంతాల మార్పు, 9 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, 164 నూతన పోలింగ్ కేంద్రాల గుర్తింపు, 44 పోలింగ్ కేంద్రములు విలీనం చేయడం వలన జిల్లాలో గతంలో ఉన్న 2141 పోలింగ్ కేంద్రము లకు గాను 2261 పెరుగుతాయని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల వారిని అభ్యంతరాలు ఏమన్నా ఉంటే తెలుపమన్నారు.

దొంగ అరెస్టు

- లారీ స్వాధీనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రెండవ పట్టణ పరిధిలో ఒక దొంగను అరెస్టు చేసి... అతని నుంచి లారీని స్వాధీనం చేసుకున్నట్లు డీయస్పీ నరసింహమూర్తి తెలిపారు. సీఐ నాగార్జునరెడ్డితో కలసి ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 7వ తేదీ రాత్రి సుమారు 10గంటల సమయంలో బనవయ్య పాలెం వద్ద కాసాగార్డెన్ చర్చ్ పక్కన పార్కింగ్ చేసిన లారీ (నంబరు:ఏపీ03టీఈ9833), ఆ లారీ లో క్లీనరుగా పనిచేస్తున్న జయచంద్ర అనే వ్యక్తి... డ్రైవరు ఇంటికి వెళ్లిన సమయంలో, కేబిన్‌లో ఉంచిన తాళాలు తీసుకుని లారీని అపహరించాడు. ఈ ఘటనపై లారీ యజమాని మధుసూదననాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... శ్రీకాళహస్తి 2వ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి కేసు నమోదు చేశారు. అనంతరం తన సిబ్బందితో కలసి దర్యాప్తు జరిపారు. తొట్టంబేడు మండలం కన్నలి గిరిజనకాలనీ వద్ద తిరుపతి%-%నాయుడుపేట బైపాస్ రోడ్డుపై నిందితుడు జయచంద్ర ను అరెస్టు చేశారు. చోరీ చేసిన లారీని స్వాధీనం చేసుకున్నారు.

జర్నలిస్ట్ సాంబ శివ కుటుంబంకు ఎన్ఆర్ఐ అయ్యప్ప మిత్రబృందం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్ కె వి బి పేట: గ్రామానికి చెందిన రాజ్ టీవీ రిపోర్టర్ సాంబ శివ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. ప్రస్తుతం అమెరికా లో ఉంటున్న అయ్యప్ప వారి మిత్ర బృందం మానవతా దృక్పథం తో స్పందించి.. వారి కుటుంబంకు ఆర్థికంగా సహాయం చేయాలి అని తలచి 2,16,000/- రెండు లక్షల పదహారు వేల రూపాయలు.. వారి కుటుంబం కు అయ్యప్ప వాళ్ళ తల్లి మరియు. వారి మామ ఉపాధ్యాయులు గోవర్దన్ శెట్టి ద్వారా రిపోర్ట్ సాంబ శివ భార్య, కు ఈ మొత్తంను వారి కర్మ క్రియ లు సందర్భంగా గురువారం అందించారు. పలువురు గ్రామ పెద్దలు ఎన్ఆర్ఐ కుటుంబ సభ్యులను నగదు అందించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో... లోకనాథ్ రెడ్డి, చంద్ర మౌళిరెడ్డి, నంద కుమార్ రెడ్డి, హేమంత్ కుమార్ గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో ఉత్తరప్రదేశ్ ఎంపీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో గురువారం ఉత్తరప్రదేశ్ ఎంపీ హరీష్ ద్వివేది కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితురాలు చాగణం శైలజ, ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ఆలయ అధికారులు ఈయనను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి,అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన బ్రాంచ్ మేనేజర్ **సుందరం హోమ్ ఫైనాన్స్, తిరుపతి శాఖ, బ్రాంచ్ మేనేజర్** సూచనలమేరకు ఇచ్చిన బోగట్టా ప్రకారం డి.నెం. **5-24,** క్రాంతి వీధి, వడమాలపేట గ్రామం, **తిరుపతి జిల్లా, లో కాపురముండు ఎ.జయరామయ్య కుమారుడు ఎ. వాసు కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్స్** నెం. **667/2009, 1094/2004,** వడమాలపేటలోని మా స్వగృహం **నుండి జిరాక్స్ సెంటర్ మధ్య దారిలో 21-10-2025న దస్తావేజులు దారిపోయినవి.** సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు విషయమై 03-11-2024న వడమాలపేట పోలీస్ స్టేషన్ నందు ఫిరియాదు చేయడమైనది. సదరు పోలీసువారు నాట్ ట్రేసబుల్ సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. సదరు డాక్యుమెంట్స్‌ద్వారా ఎ. వాసుకి ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : తిరుపతి జిల్లా, పుత్తూరు సబ్.డి., వడమాలపేట మండలం, నెం.22, వడమాల గ్రామలెక్కదాఖలాలో పంచాయితీ 5వ వార్డుకు చేరిన పుంజ సర్వేనెం. 119-1రులో పూరా విస్తీర్ణం ఎ. 0.74 సెంట్లలో ఏర్పాటుచేసిన ఇండ్ల జాగాలో కట్టియుండు డో.నెం. 1-537 గల ఆర్.సి.సి. ఇంటికి హద్దులు మరియు కొలతల వివరములు : **తూర్పు :** డా॥ నరసమ్మ, కె.దేశమ్మ గార్ల జాగ, **పడమర :** చెరువు వరవ కాలువ, **ఉత్తరం :** జె.చెంగయ్య జాగా, **దక్షిణం :** వీధి, ఈ మధ్య **తూర్పు-పడమర :** $13^1/_2$ అ॥లు, **ఉత్తరం - దక్షిణం :** 19అ॥లు, అనగా 67 చ॥గ॥లు వెరసి **మొత్తం : 499.5 చ॥అ॥**

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్, కుమ్మరతోపు,తిరుపతి. సెల్:9440259259

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ లేట్ పూరందూరు మంగయ్య గారి కుమారుడు పూరందూరు పద్మనాభం గారి యొక్క ఒరిజినల్ రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు తేది. 15.12.2011 డాక్యుమెంట్ నెం.1680/2011 మరియు నా క్లయింట్ పూరందూరు పద్మనాభం గారి భార్య వి.సునంద గారి యొక్క ఒరిజినల్ రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు తేది. 30.07.2010/ డాక్యుమెంట్ నెం.1252/2010లను తీసుకొని పిచ్చాటూరు మండలం, కీలపూడి బస్సు స్టాప్, వద్ద దారిపోయినది. సదరు విషయమై పోలీస్ వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికేటేను జారీ చేసియున్నారు. సదరు పత్రం ఎవ్వరికైన దొరికిన యెడల, ఈ దిగువ తెలిపిన చిరునామాకు అందజేసినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

షెడ్యూలు: ఐటం నెం.1: తిరుపతి, పిచ్చాటూరు సబ్ డిస్ట్రిక్టు మరియు మండలం, పట్టా నెం.428 కీలపూడి గ్రామం లెక్కదాఖలాలో సర్వే నెం.151-2ఎ పూరం ఎ.3.95 సెంట్లు హద్దులు **ఉత్తరం:** సీ భూములు, **దక్షిణం:** రెట్టగుంట, **తూర్పు:** నల్లి వేదనాయకం భూమి, **పడమర:** గుండు రాజేశ్వరి భూమి.
ఐటం నెం.2: పట్టా నెం.415, కీలపూడి గ్రామం లెక్కదాఖలాలో సర్వే నెం.150-సి ఎ. 1.90 సెంట్లు సర్వే నెం. 151 ఎ.4.56 సెంట్లు, సర్వే నెం. 163-3 ఎ.0.97 సెంట్లు, సర్వే నెం. 163-7 ఎ.0.35 సెంట్లు మొత్తం ఎ.7.78 సెంట్లు. హద్దులు **ఉత్తరం:** వి.పద్మనాభం భూములు, **దక్షిణం:** - **పడమర:** వడివేలు భూములు, **తూర్పు:** కాలువ.

A.SURESH, Advocate,
19-42-S8-620, Raja Reddy Colony, S.T.V. Nagar,
Tirupati. Cell: 9030442579

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని స్థానిక డివిఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి, పీఎం రావు దంపతుల దాతృత్వంతో క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి రాఘవరెడ్డి, వాసు గౌడ్, శ్రీనివాసరావు, ఎం.హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, కోదండ రామయ్య, గిరిబాబు, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సత్యవేడు: విద్యుత్ శాఖ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్గా పనిచేస్తూ విద్యుత్ఘాతానికి గురై ఇటీవల మృతి చెందిన సుబ్రహ్మణ్యం బాధిత కుటుంబానికి సంబంధించిన విద్యుత్ శాఖ సిబ్బంది 85 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఉదారత్వాన్ని చాటుకున్నారు. గురువారం తమ సిబ్బందితో విద్యుత్శాఖ ఏఈ వాసుదేవయ్య అలిమేలు మంగాపురం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ యజమానురాలు రేవతికి 85 వేల రూపాయల సొమ్మును అందించారు. ఈ సందర్భంగా ఏఈ వాసుదేవయ్య మాట్లాడుతూ సత్యవేడు విద్యుత్తు శాఖ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న సుబ్రమణ్యం మృతి చెందడం బాధాకరమన్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ పరంగా బాధిత కుటుంబానికి అందాల్సిన సొమ్ముకు సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. కాగా నాగలాపురం విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్తో సహా స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది 18 మంది నుంచి సేకరించిన సొమ్మును బాధిత కుటుంబానికి అందించి సిబ్బంది ఉదార స్వభావాన్ని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది శేఖర్, మురుగయ్య, లోకయ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

పోషక ఆహారంతోనే పిల్లల శారీరక ఎదుగుదల సాధ్యం

విశాలాంధ్ర-సత్యవేడు: పోషక ఆహారంతోనే పిల్లల శారీరక ఎదుగుదల సాధ్యమవుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు టాటా చారిటబుల్ ట్రస్ట్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ అసోసియేటర్ సుప్రియ చెప్పారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్త సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ అంగన్వాడి కేంద్రాల్లో పోషక ఆహార విలువలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే సత్యవేడు, వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లోని 179 అంగన్వాడి కేంద్రాల్లో గత ఎనిమిది నెలలుగా న్యూట్రిషన్పై అవగాహన కార్యక్రమం కొనసాగుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి సరైన పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఈ నేపథ్యంలో శిశు మరణాలను తగ్గించడం కోసం గర్భవతులకు క్రమం తప్పకుండా ఆహారం ఇవ్వాలన్నారు.ముఖ్యంగా గర్భవతుల్లో రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ఈ క్రమంలోనే టాటా ట్రస్ట్ కూడా న్యూట్రిషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. టాటా చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలిన చెట్లు పట్టించుకోని అధికారులు



విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మొంథా తుఫాన్ కారణంగా అక్టోబర్ మాసంలో కురిసిన వర్షాలకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వెనుక భాగంలో చెట్టు కూలి కార్యాలయం పై పడింది. కార్యాలయం పై కూలిన చెట్టు తొలగించడంలో అధికారులు విఫలమయ్యారు, తుఫాన్ కారణంగా జరిగిన సంఘటన నేటికి 17 రోజులు కావస్తున్నప్పటికీ అధికారులు స్పందించలేదు. కార్యాలయంలోనే ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాలలో చోటు చేసుకున్న సంఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారో అధికారులు తీరు అర్థం అవుతున్నది.

ఆరణియార్లో 6 లక్షల చేప పిల్లలు విడుదల

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ఆరణియార్ రిజర్వాయర్ లో వరుసగా ఏడు సార్లు చేప పిల్లలు వదలడం తన అదృష్టంగా భావిస్తున్నాని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం పిచ్చాటూరు అరణియార్ పాత గేట్ల వద్దకు ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని, అధికారులు, మత్స్య కార్మిక సంఘం నేతలతో కలిసి 6 లక్షల చేప పిల్లలను తొలివిడత గా జలాశయంలో వదిలారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మత్స్య కార్మికులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మించిన నాటి నుండి వరుసగా ఏడు ఏళ్ల పాటు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం, ప్రతి ఏటా 10 లక్షలు చొప్పున ఇప్పటి వరకు 66 లక్షల చేప పిల్లల వదిలి రికార్డు సృష్టించిన ఘనత తనకు దక్కడం సంతోషంగా ఉందన్నారు.ఈ ఏట వదలాల్సిన మిగిలిన 4 లక్షలు చేప పిల్లలు సైతం ఈ నెల 18 తరువాత జలాశయంలో వదలనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఇలా ప్రాజెక్టులో చేపలు పెంపకం వల్ల ద్వారా ప్రత్యక్షంగా 2 కుటుంబాలకు, మరోక్షంగా మరో వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి కలుగుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ పొందిన మత్స్యకార్మిక కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులను మంజూరు అయ్యిందని, వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శాంతి, స్థానిక తహశీల్దారు సుబ్రమణ్యం లను ఎమ్మెల్యే ఆదేశించారు.అలాగే తమకు సబ్సిడీకి వలలు, బోట్లు, సైకిళ్లు పంపిణీ చేయాలని అరణియార్ మత్స్య కార్మికులు ఎమ్మెల్యే ఆదిమూలం ఎదుట ఏకరువు పెట్టారు. అధికారుల ద్వారా తప్పక నివేదిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జైకా నిధులతో ఆరణియార్ ఆధునీకరణ :జపాన్ ఇండస్ట్రీస్ కో ఆపరేటివ్ అసిస్టెన్స్(జైకా) నిధులు రూ.35 కోట్లతో గతంలో ప్రారంభించిన పనులు పదిశాతం మాత్రమే పూర్తి చేసి కాంట్రాక్టర్ చేతులెత్తేశారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.ఇంకా రూ.28 కోట్లు మిగిలి ఉందని, గత కాంట్రాక్ట్ ను రద్దు చేసి, ఈ నిధులకు మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ ప్రక్రియ పై దృష్టి సారించాలని, అరణియార్ ను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి ఈ ప్రాంత అన్నదాతలను, మత్స్య కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శాంతి, ఎఫ్.డి.ఓ మధుసూదన్, అంజర్వర్ పి. రవికుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు దు రత్నం, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసులు, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, అరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, అరణియార్ మత్స్య కార్మిక సంఘం చైర్మన్ ఎత్తిరాజు రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా, సమస్యలపై దృష్టి సారించాం

సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య

విశాలాంధ్ర-సత్యవేడు: విద్యుత్ సరఫరా, సమస్యలపై విద్యుత్ శాఖ దృష్టి సారించినట్టు సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య చెప్పారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ ఆదేశాల మేరకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే విద్యుత్ శాఖ పరిధిలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల అధికారులు నేరుగా వినియోగదారులతో మొబైల్ ద్వారా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారన్నారు.ఈ నేపథ్యంలో వారంలో సోమవారం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జేఎల్ఎం, ఏఎల్ఎం సిబ్బంది పదిమంది వినియోగదారులకు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలపై ఆరా తీయాలన్నారు.మంగళవారం లైన్ మాన్ ఇలాగే విద్యుత్ వినియోదాలతో మొబైల్ ఫోన్ ద్వారా మాట్లాడి విద్యుత్ సరఫరా, లోవోల్టేజ్ సమస్య తెలుసుకోవాలన్నారు. బుధవారం లైన్ ఇన్స్పెక్టర్ వినియోగదాలతో మాట్లాడాలన్నారు. గురువారం సామాజిక ఏఈ 20 మంది వినియోగదాలతో మొబైల్ ఫోన్ లో మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలన్నారు. శుక్రవారం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 30 మంది వినియోగదాలతో మాట్లాడి సమస్యలను ఆరా తీయాలన్నారు.శనివారం పుత్తూరు ఈఈ ఆశీర్వాదం మొబైల్ ఫోన్ ద్వారా 40 మంది విద్యుత్ వినియోగదాలతో ఇంటరాక్ట్ అయ్యి విద్యుత్ సరఫరా, సమస్యలను తెలుసుకోవాలన్నారు. వారం పాటు వినియోగదాల నుంచి వచ్చిన సమస్యలను క్రోడీకరించి నివేదికను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుంది అన్నారు.

ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో గురువారం లైన్స్ క్లబ్ అధ్యక్షులు అక్కస రమణయ్య ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు లయన్ వాకాటి రామ్మోహన్ రావు దాతృత్వంతో ఎం.జె.ఎఫ్, ఐ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే పట్టణంలో రోడ్డు పక్కన కూర గాయలు అమ్ముతున్న పేద మహిళకు రెండు వేల రూపాయలు విలువచేసే గొడుగును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లైన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ రవి చంద్రారెడ్డి, ట్రెజరర్ వీరేంద్రనాథ్, మదనమేటి రమణయ్య, రూపేష్ రెడ్డి, డాక్టర్స్ చంద్రహాస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-చంద్రగిరి: జాతీయ 58వ గ్రంథా లయ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో చంద్రగిరి శాఖా గ్రంథాలయములో శుక్రవారం నుండి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారిణి ఎ. రెడ్డెమ్మ పేర్కొన్నారు. 14వ తేది వారోత్సవాలు ప్రారంభిస్తామని, 15న పుస్తక ప్రదర్శన, 16వ తేది గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖంగా పాత్ర పోషించిన వారిని స్మరించుట, 17వ తేది కవి సమ్మేళనము, 18వ తేది విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19వ తేది దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన, 20వ తేది పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. వారోత్సవాల సందర్భంగా గతంలో పాఠకులు తీసుకొని పోయిన పుస్తకాలు తిరిగి ఇచ్చిన యెడల ఆలస్యరుసుము వసూలు చేయబోమని తెలిపారు. వారోత్సవాల సందర్భముగా పాఠకులు, విద్యార్థులు గ్రంథాలయములో సభ్యులుగా చేరి ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి రెడ్డెమ్మ కోరారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో ఘనంగా జాతీయ దేవాలయ ప్రవేశ ఉత్సవం

- ఎస్సీ కులాలకు అన్ని దేవాలయాలు ప్రవేశం కల్పించాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ జి.శ్యాం ప్రసాద్ పిలుపు మేరకు, శ్రీశాంతి ఆశ్రమం రేణుకాపురం పీఠాధిపతి శ్రీ వేదాంత అనుభవా నంద స్వామి ఆధ్వర్యంలో తిరుపతి యం.ఆర్.పల్లి ధర్మక్షేత్రంలో గురువారం సాయంత్రం జాతీయ దేవాలయ ప్రవేశ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక సమరసత వేదిక, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక తిరుపతి జిల్లా సం యుక్తంగా నిర్వహించాయి.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర్య కిరణ్, లీలా ప్రసాద్, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, కట్టమంచి చంద్రబాబు, నందనవనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేదాంత అనుభవానంద స్వామి మాట్లాడుతూ, 1924-25లో జరిగిన వైకోం సత్యాగ్రహం, 1931-32లో గురువాయూర్ సత్యాగ్రహం భారత సామాజిక చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయని అన్నారు. ఈ ఉద్య మాల్లో టి. మాధవన్, కె.పి. కేశవ మీనన్, కేలప్పన్, ఇ.వి.రామస్వామి నాయక్ వంటి నాయకులు అన్ని కులాల ప్రజలను ఏకం చేశారని తెలిపారు.అలాగే 1936 నవంబర్ 12న తిరువాన్కూర్ మహారాజు శ్రీ చిత్తిర తిరునాళ్ బలరామ వర్మ అందరికీ దేవాలయ ప్రవేశం కల్పించిన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, ఆ రోజును "దేవాలయ ప్రవేశ దినోత్సవం"గా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని స్వామి వివరించారు.

తెలుగుదేశం సభ్యత్వంతో రు. 5 లక్షలు ప్రమాద భీమా

-ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు: వడమాల పేట తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి 5,00,000/- రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.వడమాలపేట మండలం, ఎస్. వి. పురం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తిరుమల సుధాకర్ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కార్యకర్తల ప్రమాద భీమా ప్రయోజనాల కోసం అవసరమైన పత్రాలను సేకరించి, నగరి నియోజకవర్గ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ కార్యాలయం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాల యానికి పంపబడినవి.వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత, తిరుమల సుధాకర్ భార్య తిరుమల నాగభూషణ ?5,00,000/- ఆర్థిక సహాయం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర జీవనం మిషన్ లైఫ్ తోనే సాధ్యం

విశాలాంధ్ర - పాకాల : సమాజంలోని మానవుల సుస్థిర జీవితం మిషన్ లైఫ్ తోనే సాధ్యమవుతుందని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పాకాల మండలం, మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మిషన్ లైఫ్ లో భాగంగా ఎన్జీసీ విద్యార్థులచే మిషన్ లైఫ్ ఎకో క్లబ్ లను ఏర్పాటు చేసి మిషన్ లైఫ్ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ "మిషన్ లైఫ్" అనేది పర్యావరణాన్ని ప రక్షించడానికి, ప్రజలలో సుస్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి భారతదేశం ప్రారంభించిన ప్రపంచ వ్యాప్త ఉద్యమమన్నారు. ఇందులో పిల్లలను భాగస్వాములను చేయడం కోసం పాఠశాలల్లో "మిషన్ లైఫ్ ఎకో క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ద్వారా విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించి వారిని పర్యావరణ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం ,తమ కుటుంబాలు సమాజంలో పర్యావరణ అనుకూల పద్ధతులను అలవాటు చేసుకోవడానికి సహకరించడం వంటి అంశాలను ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా తెలియజేస్తూ సామాజిక మార్పు తీసుకురావడం వంటి కార్యకలాపాలు చేస్తార న్నారు.ఈ క్లబ్బుల ద్వారా విద్యార్థులు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం, నీటి సంరక్షణ పద్ధతులను పాటించి పర్యావరణ దినోత్సవాల్లో పాల్గొనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

స్వార్థ ప్రయోజనాల కోసమే వైసీపీ అసత్యాలతో ప్రచారం

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : మెడికల్ కాలేజీ నిర్మాణం, మెడికల్ సీట్ల విషయంలో నాటి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన విధా నంలో వెళ్తే పది కాలేజీలు అందుబా టులోకి రావాలంటేనే 15 సంవత్సరాల సమయం పడుతుందని, అదే కూటమి ప్రభుత్వం ప్రకటించిన పీపీపీ విధానంలో అయితే రెండేళ్లలోనే 10 మెడికల్ కాలేజీలో అందుబాటులోకి వస్తాయని, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యార్థులకు 220 మెడికల్ సీట్లు, ఇందులో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని కూట మి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కృషి చేస్తుంటే వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలతో, కుట్ర పూరితంగా, ప్రజలను తప్పుదోవ పట్టిస్తో ందని. స్వార్థ రాజకీయాల కోసం వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొటా లని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసినట్టు చేస్తే మెడికల్ సీట్లు పొందాలంటే 15 సంవ త్సరాలు ఎదురు చూడాలని, 50 శాతం సీట్లు ప్రైవేటుకు పోగా, మరో 15 శాతం సీట్లు కేంద్రం కోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాయని పీపీపీ విధానంలో అయితే కేంద్రం కోటా 15 శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదని, రెండేళ్లలోనే వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. పీపీపీ విధానంలో కాలేజీ యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఉంటాయని, రిజర్వేషన్లు ప్రభుత్వ నిబం ధన ప్రకారం జరుగుతా యని, 33 ఏళ్ల తర్వాత వాటి నిర్వహణ కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకుం టుంద న్నారు. ఈ విధానంలో ఇప్పటికే పలు ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకు న్నట్లు వివరించారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి గత జగన్ ప్రభుత్వం కేవలం రూ.1,550 కోట్లు మా త్రమే ఖర్చు చేసిందని, ఈ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందేనని, రాష్ట్రం నుంచి ఒక్క రూపా యి ఖర్చు పెట్టలేదన్నారు. క్షేత్రస్థా యిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా 17 కళాశాలలు నిర్మించినట్లు అబద్ధపు ప్రచా రం చేస్తున్నారని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రం నుంచి ఎందుకు నిధులు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్మిస్తే నిధుల కొరతతో సంక్షేమ పథకాలకు ఇబ్బం ది అవుతుం దని, ఇందుకోసమే ప్రభు త్వం సమర్థవం తమైన పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టిందని, కేవలం ప్రజలకు మంచి జరిగితే చూసి ఓర్వలేకనే వైసీపీ నాయ కులు స్వార్థపూ రితంగా వ్యవహరి స్తూ సంతకాల సేకరణ పేరుతో అనవసర రా ద్ధాంతం చేస్తున్నా రని, ప్రజల కు తప్పుడు సమాచారాన్ని అందిస్తు న్నారని ఆరోపిం చారు. కల్తీ మద్యంతో లక్షలాది మంది పేదల ఆరోగ్యా న్ని పాడు చేసిన నాటి వైసీపీ ప్రభుత్వ ంనేడు పేదల కు మంచి వైద్య విద్య, వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో తలపె ట్టిన కార్యక్ర మాన్ని అడ్డు కు నేందుకు కుట్ర పూరి తంగా వ్యవ హరిస్తుం దన్నారు. వైసీపీ కుట్ర రాజకీ యాలను ప్రజలు నమ్మడం లేదనే విష యాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తించాల న్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు సారథ్యంలో స్వర్ణాంధ్రను సాధించు కొని ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్ర రాష్ట్రంగా నిలబెడతారని తెలిపారు.

అమ్మాయిల భద్రతపై అవగాహన

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గల శ్రీచైతన్య పాఠశాలలో గురువారం అమ్మా యిల భద్రతపై అవగాహన కార్యక్రమంనిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో అమ్మాయిలు వారి భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. కొత్తవ్యక్తులను సులభంగా నమ్మకూడదని తెలిపారు. ఏదైనా సందర్భాల్లో అసౌకర్యంగా అనిపిస్తే తల్లిదండ్రులు, లేదా ఉపాధ్యాయులకు తెలపాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అమ్మాయిలు ఎవరితో ఎలా మెలగాలో తెలుసుకోవాలన్నారు. వ్యక్తిగత సమాచా రాన్ని, ఫోటోలను మొబైల్ నెంబర్లను ఆన్‌లైన్‌లో తెలియజే యకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, డీన్ త్రివేణి, ఇన్చార్జి కల్పన తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర కార్వేటినగరం: మాజీ డిప్యూటీ సీఎం నారాయ ణస్వామి కుమార్తె కె. ప్రతిభగాంధీ జె. హేమ ప్రసాద్ వీరి వివాహ దినోత్సవ సందర్భంగా కార్వేటినగరం రాస్ వృద్ధాశ్రమం నందు కేకు కట్ చేసి, స్వీట్, అన్నదానం పండ్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో నగరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎం. ధనం జయ వర్మ,ఎంపీటీసీ వెంకటేష్, వైసిపి సాయిరాయల్ వైసీపీ లీడర్, కట్లరవిరెడ్డి, ఎం. దొరబాబు, బి. గౌతమ్ రాజు, వృద్ధులు,ప్రకాష్‌సూపర్వైజర్ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పూతలపట్టు నియోజకవర్గంలో టిడిపి పార్టీ 5 మండలాల కన్వీనర్లు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం పరిధిలో గల సి డి ఎం కళ్యాణమండపం నందు గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఐదు మండలాల కన్వీనర్లు పూతలపట్టు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీ మోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు.. .అనంతరం బంగారుపాలెం మండల కన్వీనర్ధరణి ప్రసాద్, తవణంపల్లి మండల కన్వీనర్ వెంకటేశ్వర చౌదరి, యాదమరి మండల కన్వీనర్ మురార్జి, ఐరాల మండలకన్వీనర్లజిహరిబాబు నాయుడు, పూతలపట్టు మండల కన్వీనర్ దొరబాబు చౌదరి లకుకార్యకర్తల మధ్య ఐదుగురికి ఘనంగా పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ మండల పరిధిలోని కార్యకర్తలకు, ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలిపారు.తాము ఇంత ఉన్నత స్థాయికి రావడానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ కు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ, 40 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పట్ల అందరూ ఆకర్షితులై ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికిహైరాల జడ్పిటిసి సుచిత్ర కన్నా నాయుడు మాజీ జెడ్పిటిసి లలిత యాదమరి మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్ర బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు కాణిపాకం దేవస్థానం చైర్మన్ మని నాయుడుగంగారపు గోపి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొంగరవారిపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం ఎం.కొంగరవారి పల్లి గ్రామంలో ఎంఎల్ఏ పులివర్తినాని పర్యటించారు. రైల్వే స్థలంలో అక్రమ కట్టడాలు చేపట్టారని ఓ మహిళ తప్పుడు ఫిర్యాదు చేయడంతో రైల్వే పోలీసులు సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నివసిస్తున్న జాగాలో రైల్వే అధికారులు చెట్లను తొలగిస్తుండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఘటనా స్థలానికి చేరుకొని పనులను నిలుపుదల చేశారు. కొంగరవారిపల్లి గ్రామ ప్రజలకు అండగా నిలబడి ఘటన విషయాన్ని నాని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రోటరీ క్లబ్ లో నిర్వహించిన యూత్ యాక్టివిటీస్ లో ఎంజీఎం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి బహుమతులు కైవసం చేసుకున్నారు. వీరిని ఎంజీఎం డైరెక్టరు గుడ్లూరు ఐశ్వర్య గురువారం అభినందించారు. సీనియర్ చిత్రలేఖన పోటీల్లో టి.హర్షవర్ధన్‌కు రెండవ బహుమతి వచ్చింది. ఇతనికి మెమొంటో, రూ.2 వేలు నగదు బహుమతి అందజేశారు. వక్తృత్వ పోటీల్లో జూనియర్ల విభాగంలో ఉన్నతి సాయి మొదటి బహుమతి గెలుచుకుంది. ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో పర్నికా సంతోషిని రెండవ బహుమతి గెలుచుకుది. జూనియర్స్‌లో వి.శశాంక్, సీనియర్స్ ఫాన్సీ డ్రెస్ లో మహవీన్ సుల్తానా ప్రోత్సాహక బహుమతులు గెలుచుకు న్నారు. ప్రధానోపాధ్యాయులు మునిరత్నంనాయుడు పాల్గొన్నారు.

గ్రామ కమిటీలలో యువతకు ప్రాధాన్యం

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని ఉన్సిగానిపల్లి పంచాయతీ కి చెందిన వైయస్సార్ సిపి గ్రామ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాబురెడ్డి మరియు కో కన్వీనర్ చంద్రారెడ్డి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సీ భరత్ ఆదేశాల మేరకు ఉన్సిగానిపల్లి గ్రామ పంచాయతీకి సంభంది గురువారం నిర్వహించిన గ్రామ కమిటీల ఎన్నికల లో భాగంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చంద్రప్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శి గా శివ శంకర్, యూత్ అధ్యక్షుడిగా మునెప్ప, సోషయల్ మీడియా కన్వీనర్ గా సుబ్రమణ్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కోకన్వీనర్ 2 పెనువేలు సింహ, నియోజకవర్గ కో ఆప్షన్ సభ్యులు, మైనారిటీ అధ్యక్షులు బర్కతుల్లా, మాజీ ఎంపీపీ సుబ్రమణ్యం, ఉన్సిగానిపల్లి సర్పంచ్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిభిరం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు శెంగుందర్ మక్కల్ నల సంఘం ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 14వ తేదీ శుక్రవారం ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు గేట్ పుత్తూరు గోవిందమ్మ వారి గుడి వెనుక శెంగుందర్ మండపం నందు అనుభవం కలిగిన డాక్టర్లచే షుగర్ వ్యాధి, బి.పి, నరాల జబ్బులు, కీళ్ల నొపులు, పంటి నొప్పి, జలుబు, జ్వరము, రక్త పరిక్షలు, ఇంకా కొన్ని వ్యాధులకు ఉచిత వైద్యము చేసి మందులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కంటి వైద్య నిపుణుల

కష్టపడినవారికి పార్టీలో గుర్తింపు: ఎమ్మెల్యే పాశిం

విశాలాంధ్ర-గూడూరు: పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన వారిని ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ మర్చిపోదని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మండల క్లస్టర్, యూనిట్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ చెండాను ఆవిష్కరించి, మా తెలుగు తల్లికి గేయాన్ని ఆలపించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన వారిని ఎవరిని మర్చిపోయేది లేదని స్పష్టం చేశారు. తప్పుడు కేసులు , దౌర్జన్యాలు అన్ని అనుభవించి ఈ రోజు అధికారంలో ఉన్నామన్నారు. గ్రామా ల్లోని సమస్యలను నేరుగా నా దగ్గరకు రండి నేను అందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామాల్లో ఉన్న బీజేపీ, జనసేన నాయకులను కలుపుకొని పోవాలని సూచించారు. బీజేపీ, జనసేన ఇద్దరి సహకారం లేకపోతే ఈరోజు అధికారంలో ఉండేవాళ్ళం కాదని అన్నారు. గూడూరు నియోజకవర్గంలో ప్రతి నెల 16 కోట్ల రూపాయలు పెన్షన్లు అందిస్తున్నామని ఇప్పటివరకు 3 కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధి బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. గూడూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం కేక్ ను కట్ చేసి నాయకులకు అందించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్. గూడూరు పట్టణం రూరల్ చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు, మండలాల అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు నాయుడు, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, రహీం, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, మహిళా నాయకులు గుండాల లీలావతి, మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు.

భరద్వాజ తీర్థంలో సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజతీర్థంలో భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగ దొడ్లు వంటి సౌకర్యారలు కల్పించాలని హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్‌బాబు కోరారు. గురువారం ఆయన సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు ఎక్కువ సంఖ్యలో ఈప్రాంతానికి వస్తున్నారన్నారు. దీంతో సందర్శకుల తాకిడి పెరిగిందన్నారు. అయితే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడంలో ఆలయ అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తోందనిచెప్పారు. మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నిర్మించిన మరుగుదొడ్లు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. అదే విధంగా స్నానఘట్టాలు, తాగునీటి వసతిఏర్పాటు చేయాలన్నారు. దీనిపై అధికారులు స్పందించాల్సి ఉందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చిలకా రంగయ్య, కన్నా వెం కటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కంఠం స్థలాలు సర్వే

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామాలలో గ్రామకంఠం స్థలాలను గుర్తించి వాటికి స్వామిత్వ పథకం ద్వారా పట్టాలు అందిస్తామని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు. మండలంలోని పెద్ద పాలివేడు గ్రామ పంచాయతీ లో గురువారం ఎంపీడీవో అధ్యక్షతన స్వామిత్వ కార్యక్రమం పై గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో ఖాళీ స్థలాలను, గృహాలు, పంచాయతీ కార్యదర్శులు సర్వేర్లతో చేసిన సర్వేలు నమోదు చేయడం జరిగిందన్నారు. వీటి వివరాలు 9(2) నోటీసులు రూపంలో అధికారులు తెలియజేస్తారు. అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. కార్యదర్శి లోకమూర్తి వీఆర్వో సర్వే ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి శ్యామసుందర రావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో మినీ గురుకులం నందు ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను 13 మంది విద్యార్థినుల చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఆ తదుపరి ప్రిన్సిపల్‌గా ప్రమోషన్ పొంది బదిలీపై వెళుతున్న వై. మేరీ ప్రియతకు అభినందనలు తెలుపుతూ సన్మానించడం జరిగింది. అదేవిధంగా మినీ గురుకులం నూతన హెచ్ఎం, వార్డెన్ గా బాధ్యతలు చేపట్టిన కె.వి. రజిని కుమారి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వై.మేరీ ప్రియత మాట్లాడుతూ చదువ పట్ల శ్రద్ధ వహించి గురువులు చెప్పేది శ్రద్ధగా విని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతన హెచ్ఎం కె.వి.రజనికుమారి మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉండి బాగా చదివినప్పుడే మీ ద్వారా మీ తల్లిదండ్రులకు సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. అనంతరంమయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ చదువు లేనిదే సమాజంలో గౌరవం లేదని అందుకే చేదువే మనకు ముఖ్యమని అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడి చదివి భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వై.మేరీ ప్రియత, హెచ్ఎం కె.వి.రజిని కుమారి, మయూరి శ్యామ్ యాదవ్ ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు కూటం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ క్రమంలో ఇమాములు మోజోములకు ఒకసారి రా గౌరవ వేతనం 90 కోట్ల రూపాయలు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని నియోజకవర్గ మైనార్టీ నాయకులు పట్టణ ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు సయ్యద్ సుహేల్ భాష పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి చలో చూపడం చాలా అభినందనీయకమన్నారు 2025 26 బడ్జెట్ గాను ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ఇమాములు మోజోముల గౌరవేత్తనం కింద 90 కోట్ల రూపాయలు విడుదల చేయడం చాలా విశేషం అన్నారు. ఈ నిధుల ద్వారా ఆర్థిక తోడ్పాటు ఏర్పడుతుందన్నారు నెలకు 15వేల రూపాయలు లెక్కన సంవత్సరానికి ఒక మసీదుకు కోటి 80 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు 2024 2025 జనవరి వరకు గౌరవ వేత్తనం కేటాయించడం జరిగిందన్నారు ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించిన నారా చంద్రబాబు నాయుడుకు ముస్లిం మైనార్టీల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ముఖ్యంగా ఇమాములు మోజములకు నిధులు కేటాయించడంపై మా ముస్లిం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలి

డా. యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిం చేందుకు సీఐఐ రాష్ట్ర ప్రభుత్వం కలిసి అందాల సాగర నగరం విశాఖపట్నంలో అత్యంత ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న భాగస్వా మ్య సదస్సు విజయవంతమై రాష్ట్రంలోకి పెట్టుబడులు వరద లా పోటెత్తాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు అభిలషించారు. స్థానిక ఏడు గంగల ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న ఇఐఐ 30వ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.10లక్షల కోట్లు పెట్టుబడి రూపంలో సాధించాలని లక్ష్యంగా చేసుకొని చంద్రబాబు నాయుడు గారు మరియు వారి మంత్రి మండలి పనిచేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మురళీ నాయుడు, చంద్రబాబు, సులేమాన్, కష్ణమూర్తి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎస్ఎంసి ఖాళీలను నవంబర్ 20లోపు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కారణంగా ఏర్పడిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు (ఎస్ఎంసిలు) లోని ఖాళీలను నవంబర్ 20లోపు భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేష్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు ఆర్టిఈ చట్టం, ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.41/2013, 19/2025, 20/2025 ప్రకారం ఈ భర్తీ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎస్ఎంసిలలో ఏర్పడిన చక్రాకార, యాదృచ్ఛిక ఖాళీలను తక్షణమే గుర్తించి, నిబంధనలకు అనుగుణంగా సభ్యుల ఎంపిక చేపట్టాలని జిల్లా విద్యాశాఖ తెలిపింది. ఎంట్రీ క్లాస్ తల్లిదండ్రులను ఎస్ఎంసిలోకి చేర్చడం, పాఠశాల విడిచి వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రుల స్థానంలో కొత్త సభ్యులను ఎన్నుకోవాలని సూచించింది. ఖాళీగా ఉన్న చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ స్థానాలను నిబంధనల ప్రకారం భర్తీ చేయాలని, వారిలో కనీసం ఒకరు బలహీన వర్గాలకు చెందిన తల్లిదండ్రి, ఒకరు మహిళా సభ్యురాలు ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించి మండల అధికారులకు నివేదిక పంపాలని, మండలాధికారులు పర్యవేక్షణ చేసి జిల్లా కార్యాలయానికి రోజువారీ నివేదిక అందజేయాలని సూచించారు. అన్ని పాఠశాలలు, అధికారులు ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ నరసింహ పర్వ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్సనల్, కమ్యూనిటీ హైజన్ గురించి తెలుసుకుని దానిని సమాజంలోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. టిని పదులో జరిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాపనయ్య సాయి వెంకటేష్, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

వంటశాల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-తడ: తడ బాలురు ఉన్నత పాఠశాల ఆవరణలో వంటశాల నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. కారూరు పారిశ్రామిక వాడలోని సెన్ గోబిన్ పరిశ్రమ యాజమాన్యం దాతృత్వంతో బాలికల మరియు బాలురు పాఠశాల లో చదివే విద్యార్థులకు వంటశాలతో పాటు డైనింగ్ హాలు, స్టేజీ నిర్మాణం, పాఠశాల గదుల తలుపులు కిటికీల పునఃనిర్మాణం, బాలికల పాఠశాల విద్యార్థినులకు మరుగుదొడ్ల నిర్మాణాలు చేసేందుకు సెన్ గోబిన్ పరిశ్రమ మేనేజర్ మరియు టీం లీడర్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వంటగది నిర్మాణంతో పాటు డైనింగ్ హాలు నిర్మాణం మరియు పాఠశాలలో మౌలిక వసతులు, స్టేజి నిర్మాణాన్ని ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లు మంజూరు చేసిన శుభ సందర్భంగా కార్వేటినగరం మండలం ముస్లిం మైనారిటీ సోదరులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో 90కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్ కి నెలకు 10 వేల రూపాయలు మౌజన్‌కి 5000 రూపాయలు చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని, మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్ ధన్యవాదాలు తెలిపారు. కార్వేటినగరం పట్టణం జామియా మస్జిద్ ఇమామ్, మౌజన్, అబ్దుల్ రెహ్మాన్, ఢంకా నియాజ్, యాకూబ్ ఖాన్, సాజిద్ బాషా, షేక్ సందాని, ఫయాజ్, ఖలందర్, ఇర్ఫాన్ బాషా, జమాల్ బాషా పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి

శ్రీకాళహస్తి పట్టణ, తొట్టంబేడు మండలాధ్యక్షుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ పటిష్టతకు కృషి చేస్తామని ఎన్నికైన శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలాల అధ్యక్షులు విజయకుమార్, రావిళ్ల మునిరాజానాయుడు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో వారు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు న్యాయంచేయడమే తన లక్ష్యమన్నారు. పార్టీ విజయం కోసం పనిచేసి ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించేలా బాధ్యతలు కేటాయించామని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పించామన్నారు. నియోజవకర్గంలో కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు. నిత్యంప్రజల్లో ఉండి వారిసమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని పాకాల శాఖ గ్రంథాలయంలో నేటి నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు, పుస్తక పఠన ప్రాముఖ్యత తెలియజేయడం, గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి స్మరించుకోవడం, కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు, మహిళలకు రంగవల్లి పోటీలు, డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన క్విజ్ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పాఠకులు, గ్రామ ప్రజలు, నిరుద్యోగులు గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని తమ విలువైన సూచనలు అందించి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

రాహు-కేతు పూజల్లో సినీ నటి స్నేహ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో గురువారం సినీ నటి స్నేహ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అంతకు ముునుపు ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి... స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

టీడీపీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడిగా షేక్ కరీం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులుగా షేక్ కరీం ను నియమించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈయనకు గురువారం నియామక పత్రం అందజేశారు. ఎన్టీఆర్ భవన్ లో షేక్ కరీం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ... కష్టపడ్డ వారికి సహాయం చేయడంలో కానీ... మంచి పదవులు ఇవ్వడంలో కానీ బొజ్జల కుటుంబం ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఇందుకు తానే నిదర్శనం అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చిన ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి... పార్టీకి మంచి పేరు తీసుకువస్తానన్నారు.

పుత్తూరులో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు, నారాయణవనం శాఖా గ్రంథాలయాల్లో ఈనెల 14 తేదీ నుండి 20 తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పుత్తూరు శాఖ గ్రంథాలయ అధికారి కె.మీన కుమారి, నారాయణవనం శాఖ గ్రంథాలయ అధికారి ఎం.జీవన్ తెలిపారు. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్సార్ రంగనాథన్ మరియు అయ్యంకి వెంకటరమణయ్య వారిని స్మరించుట, 17న స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహణ, 18న హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం, 19న మహిళా దినోత్సవం, 20న వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

వెంకటగిరి పెద్దరాజా వివిఆర్కే యాచేంద్ర జయంతి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి ప్రజల ఆరాధ్య దైవం వెంకటగిరి పెద్ద రాజాగారైన స్వర్గీయ శ్రీశ్రీశ్రీ వి.వి.వి.ఆర్.కె. యాచేంద్ర 101వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన మనుమడు ప్రస్తుత యువరాజు వెలుగోటి సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 10-30 గంటలకు రాజాగారి నగరి నుండి కైవల్యానదీ తీరం లో ఉన్న పెద్దరాజా వారి విగ్రహం వద్దకు చేరుకోవడం ఉదయం 11 గంటలకు పెద్ద రాజావారి విగ్రహం వద్ద వెంకటగిరి సంస్థానాధీశులు అభిమానుల ఆత్మీయ ఘన నివాళి 11-30 గంటలకు కొత్త బ్రిడ్జి దగ్గర సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర చే అన్నదాన కార్యక్రమం, 12 గంటలకు క్రాస్ రోడ్ దగ్గర సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర చే అన్నదాన కార్యక్రమం, 12-15 గంటలకు పోలకేంద్రం సెంటర్ వద్ద సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర అన్నదాన కార్యక్రమం జరుగును.

పలుచోట్ల బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

విశాలాంధ్ర-పుత్తూరు: తిరుపతికి చెందిన బాంబ్ స్క్వాడ్ గురువారం పుత్తూరు పట్టణంలోని పలు ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించింది. ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు దుర్ఘటన నేపథ్యంలో పుత్తూరు రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రముఖ ఆలయాల వద్ద తనిఖీలు చేపట్టారు. నలుగురు సిబ్బంది కలిగిన టీమ్ తో పాటు ఓ జాగిలం తనిఖీల్లో పాల్గొంది.

ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: తూగుండ్రం పంచాయతీ అవల కొండ ఉర్దూ పాఠశాల ఆవరణలో డాక్టర్లు ప్రవీణ్, మౌనిక ఆదేశాలతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 64 మంది స్థానికులకు రక్త పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరికరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ రోజులు జ్వరం ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, బూత్ కన్వీనర్ మెహదీ అల్లి, టిడిపి నాయకులు అతేహార్ అలీ, వాయిద్, జక్కి అబ్బాస్, ఏఎన్ఎంలు గంగ, కామాక్షి, ఆశా వర్కర్లు ఫర్వీన్, ఫాతిమా, పాల్గొన్నారు.

పుత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ క్యాంప్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఐటి డిపి ఆపరేటర్ శివ తెలిపారు. ఈ క్యాంప్ ఈ నెల 6 నుండి అందుబాటులో ఉంటుందన్నారు. అందువల్ల మీ క్లస్టర్ లోని ప్రజలకి ఆధార్ కి సంబంధించి ఎటువంటి అప్డేట్స్ ఉన్న ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ సేవలు న్యూ ఎన్రోల్మెంట్, పుట్టిన తేదీ మార్పు, పేరులో అక్షర దోషాలు మార్పు, బయోమెట్రిక్స్ అప్డేట్, మొబైల్ నెంబర్ లింక్ అడ్రెస్స్ మార్పు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వెంకటగిరి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుండి 20వ తేది వరకు వారం రోజులు పాటు వెంకటగిరి మహాత్మా గాంధీ శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహించబడును. గ్రంథాలయ సహాయకురాలు టీ.లీలావతి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ గురువారం వెంకటగిరి మండల ఎంఈఓ- 1 ఎన్.కొండయ్య నాయుడు, ఎంఈఓ- 2 సి.బాబాయ్ ఇతర ఉపాధ్యాయులు ఆవిష్కరించడం జరిగింది.

రోగులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్తిరపల్లి పరిధిలో గురువారం కార్వేటి నగరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ హేమశ్రీ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన వారికి వివిధ వ్యాధులకు సంబంధించి ఎక్స్రే తీయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొత్తం 165 మందికి ఎక్స్రే పరీక్షలు చేయడం జరిగినది. కార్యక్రమానికి సాయి శంకర్ రెడ్డి మరియు సోమశేఖర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా విధులు నిర్వహించారు. అలాగే మనోహర్ ఎక్సరే టెక్నీషియన్, టిబి సూపర్వైజర్ పవన్, టిబి సూపర్వైజర్ తిరుమల, హెల్త్, ఎంఎల్హెచ్పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి టిడిపి నాయకుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లిలోని రాయల్ మహాల్ నందు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వారి వారి పదవులకు ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండల తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. మండల అధ్యక్షులుగా కిషోర్ గౌడ్ కార్యదర్శిగా సుబ్రహ్మణ్యంశెట్టి ప్రమాణం చేయడం జరిగినది అనంతరం వివిధ పంచాయతీల అధ్యక్షులు కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ ప్రసంగిస్తూ ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం అధ్యక్షుడిగా తమకు మరోసారి అవకాశం ఇప్పించినటువంటి పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డికి మంత్రి లోకేష్‌కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: మండలంలో వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం తిరుపతి టిడిపి కార్యాలయంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి సమక్షంలో వైసీపీ నాయకులు భారీగా టిడిపిలోకి చేరారు. టిడిపిలోకి చేరిన ప్రతి ఒక్కరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో తమకు ఎలాంటి లబ్దిచేకూరలేదని అని అన్నారు. దీంతో టీడీపీలోకి చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు కే.సతీష్ నాయుడు, పిచ్చాటూరు మండల టిడిపి అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సురుటుపల్లి చైర్మన్ పద్మనాభ రాజు, సింగిల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు, హేమంత్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రేటర్ తిరుపతిలో విలీనానికి విముఖత..!

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుపతి సమగ్రాభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తూ గ్రేటర్ తిరుపతిగా మార్చాలన్న ప్రతిపాదనను తెర మీదకు తెచ్చారు. ఇప్పటికే తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌గా ప్రజలకు సేవలు అందిస్తూ పన్ను భారం పెట్టడంతో నగర వాసులు అల్లాడుతున్నారు. తాజాగా గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనల్లో తిరుపతి నగరంతో పాటు తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు మండలాలను కలపడంతో పల్లె వాసులు భయపడుతున్నారు. గ్రేటర్ తిరుపతిలో విలీనం వల్ల కలిగే లాభాల కంటే నష్టమే ఎక్కువగా ఉందంటూ ఆయా మండలాల్లోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ప్రజలకు సమగ్రంగా వివరిస్తుండటంతో అందరూ ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు న్నారు. అందులో భాగంగానే తిరుపతి రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గ్రేటర్ తిరుపతిని వ్యతిరేకిస్తూ తీర్మాణం చేయగా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు కూడా అదే బాటలో వెలుతున్నారు. గ్రామ సభలు నిర్వహించి విలీనానికి విముఖత చూపుతూ తీర్మాణం చేస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలో 34 గ్రామ పంచాయతీల్లో దశల వారీగా గ్రామ సభలు జరుగుతున్నాయి. గ్రామ సభల్లో స్థానికంగా ఇబ్బందులు, సమస్యల పరిష్కారంతో పాటు గ్రేటర్ తిరుపతి విలీనం వల్ల కలిగే నష్టాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే గ్రేటర్ తిరుపతిలో కలవడం వల్ల పంచాయతీ వచ్చే లాభాలపై కూడా చర్చించిన సర్పంచ్‌లు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని, పల్లె వాతావరణం పూర్తి కనుమరుగు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు మెజారిటీ ప్రజల అభిప్రాయాలను రికార్డు చేసుకుని విలీనానికి విముఖత వ్యక్తం చేస్తున్నట్లుగా గ్రామసభల్లో తీర్మాణం చేశారు. సి.మల్లవరం పంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి ఇప్పటికే విలీనానికి వ్యతిరేఖంగా తీర్మాణం చేయగా గురువారం వెంకటపతినగర్ పంచాయతీలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ చిన్నియాదవ్ పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామస్తులు అందరి సమక్షంలో విలీన ప్రక్రియకు వ్యతిరేఖంగా తీర్మాణం చేశారు. ఇలా ప్రతి ఒక్క పంచాయతీ నుంచి విలీనానికి విముఖత వ్యక్తం చేస్తూ చేసిన తీర్మాణ ప్రతులను ప్రభుత్వానికి పంపాలని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అధికారులను కోరుతున్నారు.

గౌడ సంఘం మద్యం షాపు ప్రారంభానికి అడ్డంకులు

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రభుత్వం నుండి చట్టబద్ధమైన లైసెన్స్ పొందినప్పటికీ షాపు ప్రారంభానికి అడ్డంకులు ఎదురవుతున్నాయని గురువారం పుత్తూరు గౌడ్ సంక్షేమ సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గౌడ్ సంక్షేమ సంఘం తరపున అత్తరాల నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ ప్రకారం మా షాపు పుత్తూరులో స్థాపించడానికి అనుమతి లభించింది. మొదట తొర్రూరు రోడ్డులో ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తర్వాత విష్ణుహల్, ఈసలాపురం, కళ్యాణపురం ప్రాంతాలకు మార్పు చేసినా అక్కడ కూడా అనుమతించలేదు. చివరగా తిరుపతి రోడ్డులో ఎక్సైజ్ శాఖ అనుమతులతో షాపును ప్రారంభించడానికి సిద్ధమయ్యాం. కానీ నవంబర్ 5వ తేదీ బుధవారం కూడా ఓపెనింగ్ జరగనివ్వలేదు, అని వివరించారు. ఈ విషయంపై ఇప్పటికే స్థానిక ఎక్సైజ్ సీఐ, డీఎస్పీ, ఎస్పీ, ఏఎస్పీ లకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో, గురువారం న్యాయం కోసం తిరుపతి జిల్లా ప్రెస్‌క్లబ్ మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని అత్తరాల నారాయణ తెలిపారు. రూ.7.50 లక్షల లైసెన్సు ఫీజు కూడా తాజాగా చెల్లించాము. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్, అత్తరాల శ్రీరాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం గౌడ్, శ్రీనివాస్ రామయ్య గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: పిడిఎస్ఓ ఏరియా మహసభ గురువారం పట్టణంలోని పింజల వీరయ్య కళ్యాణమండపంలో జరిగింది. పిడిఎస్ఓ నాయకులు సిహెచ్ పవన్ అధ్యక్షతన మహసభ ప్రారంభమైంది. ప్రధాన వక్తగా పాల్గొన్న ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం విద్యను వ్యాపారంగా మార్చే కుట్ర. ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ఇవ్వడం ద్వారా 1500 ఎంబీబీఎస్ సీట్లు ప్రభావితమవుతున్నాయి. ఇది పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మారుస్తోంది. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర నాయకులు కె. అజిత మాట్లాడుతూ అశాస్త్రీయ విద్యా విధానం, నిరుద్యోగం, మత్తు పదార్థాల వ్యసనం, అశ్లీల సంస్కృతి కలిసి యువతను దారితప్పిస్తు న్నాయన్నారు. తిరుపతి జిల్లా పిడిఎస్ఓ కార్యదర్శి ఆర్.ఆశ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం - 2020 ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కార్పొరేటీకరించడానికి ప్రయత్నిస్తోందన్నారు.

ఘనంగా టీడీపీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. పలమనేరు పట్టణం మరియు మండలం తోపాటు గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం జరిగింది. బైరెడ్డిపల్లి మండలానికి సంబంధించి అక్కడ మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగగా పలమనేరు టిడిపి కార్యాలయంలో గంగవరం, పెద్దపంజాణి, పలమనేరు రూరల్ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఇక పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారం స్థానిక మదనపల్లి రోడ్డు లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగింది. పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆర్బిసి కుట్టి, ప్రధాన కార్యదర్శిగా గిరిబాబు, ఉపాధ్యక్షులుగా రూపేష్ లు తమ కార్యవర్గంతో ప్రమాణ ప్రమాణ స్వీకారం చేశారు. గంగవరం మండల పార్టీ అధ్యక్షులుగా సోమశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ప్రతాప్ రెడ్డి, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం శెట్టి, పలమనేర్ మండల పార్టీ అధ్యక్షులుగా నాగరాజ్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా గణేష్, పెద్దపంజాణి మండలం పార్టీ అధ్యక్షులుగా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా చలపతిలు తమ కార్యవర్గాలతో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

త్రాగునీటి సమస్య లేని గ్రామం దాదేపల్లి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ దాదేపల్లి గ్రామంలో దాదాపుగా 400 కుటుంబాలకు పైగా ఉన్నాయి జనాభా 1400 పైగా ఉన్నారు గ్రామంలో ఇప్పటికే రెండు త్రాగునీటి బోర్లు వేశారు అయినా కానీ రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం రాత్రి త్రాగునీటిబోరు వేయగా నాలుగు ఇంచీల నీళ్లు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండదని, మసీదుల్లో పూజలు నిర్వహించారు, త్రాగునీటి బోరు వేయడానికి ముఖ్య కారకులు గ్రామ సమస్యలు పరిష్కరించే దిశలో పుంగనూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్ల రామచంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, గువ్వల రమేష్ రెడ్డిచిట్టి, సహకారంతో ప్రముఖులు క్షత్రియ వంశీయులు అపూర్వ సహోదరులు ప్రోత్సాహంతో త్రాగునీరుబోరు వేయడం జరిగిందని గ్రామస్తులన్నారు.

టిడిపి పాలక మండలి సమావేశంలో పలువురు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-రామకుప్పం: మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా వెంకటరమణ ను అదేవిధంగా మైనారిటీ సెల్ మండల అధ్యక్షునిగా ఆదిల్ బాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పాలక మండలి సమావేశం లో పలువురికి మండల స్థాయి పదవులతో సత్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా తమపై విశ్వాసం తో ఇంతటి పదవులకు ఎన్నుకోవడానికి సహాయ సహకారాలు అందించిన పార్టీ పెద్దలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా పార్టీ తమపై తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ సీనియర్ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ మునస్వామి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ సీతాపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, ఐటీడీపి మండల అధ్యక్షుడు సురేష్, చాంద్ బాషా, మంజునాథ్, సుబ్రి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : గురువారం ఉదయం రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3 లక్షల గృహాలకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ గృహవాసులందరినీ భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రతి ఇంటి నుండి ఒక్క పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి, మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

ఘనంగా "ఐడియా టు ఐకాన్ - స్టార్టప్ గ్రోత్ స్ట్రాటజీస్" సెమినార్

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎస్ఎస్ఐఐఈ-టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో, మైటీ-జెనెసిస్ ప్రోగ్రామ్ కింద "ఐడియా టు ఐకాన్ - స్టార్టప్ గ్రోత్ స్ట్రాటజీస్ (సిరీస్-2)" అనే సెమినార్‌ను సావేరి సెమినార్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 260 మంది విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, స్టార్టప్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పరిశ్రమ నిపుణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ మాజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిర్మల దత్తా మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఎఐ) జెనరేటివ్ ఎఐ ప్రపంచ పరిశ్రమలను కొత్త దిశగా తీసుకెళ్తున్నాయని, తక్కువ వనరులతో ఎక్కువ ఫలితాలను సాధించగల సాంకేతికతగా ఎఐ నిలుస్తోందని తెలిపారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నుంచి డ్రగ్ డిస్కవరీ వరకు ఎఐ వినియోగాన్ని వివరించారు. యూఎస్ఏ సెన్సల్ హెల్త్ ప్రెసిడెంట్ డా. దీపక్ సిర్దేశ్ముఖ్ "హెల్త్‌కేర్ రంగంలో ఎఐ డిజిటల్ టెక్నాలజీల అవకాశాలు, సవాళ్లు" అనే అంశంపై ప్రసంగించారు. ఎఐ మన జీవితంలో మహాభారతంలోని కృష్ణుడిలా మార్గనిర్దేశనం చేయాలి కానీ నియంత్రించకూడదు" అని ఉదాహరణగా తెలిపారు. లాంగ్వేజ్ మోడల్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ట్రెడిషనల్ ఎఐ, జెనరేటివ్ ఎఐ, ఏజెంటిక్ ఎఐ వంటి నూతన సాంకేతిక ధోరణులపై వివరణ ఇచ్చారు. డా. జె. సూర్యకుమార్, సిఈఓ, ఎస్ఎస్ఐఐఈ-టిబిఐ మాట్లాడుతూ, "మైటీ-జెనెసిస్ ప్రోగ్రామ్ ద్వారా టియర్-2 టియర్-3 నగరాల నుంచి వచ్చిన స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ, ఏఐ/ఎంఎల్, బ్లాక్‌చెయిన్, దీప్‌టెక్ హెల్త్‌కేర్, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో పనిచేస్తున్న సంస్థలకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రాజని హాజరై నిపుణులను సత్కరించి, ఎస్ఎస్ఐఐఈ-టిబిఐ బృందాన్ని అభినందించారు.

రాష్ట్ర స్థాయి రెవిన్యూ క్రీడల్లో తిరుపతి జిల్లా సత్తా

- అనంతపురంలో మెరిసిన రెవిన్యూ ఉద్యోగులు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తిరుపతి జిల్లా రెవిన్యూ ఉద్యోగులు ప్రతిభ చాటారు. డిప్యూటీ తహసీల్దార్ సురేంద్ర, జయరాజ్ క్యారమ్స్‌లో ప్రథమ స్థానం సాధించగా, పుత్తూరు తహసీల్దార్ కార్యాల యం టైపిస్ట్ మాధవి మ్యూజికల్ చెయర్స్‌లో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. పతకాలు సాధించిన వారిని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా రెవిన్యూ అధి కారి జి. నరసింహులు గౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.., క్రీడలు ఉద్యోగుల్లో ఉత్సాహం పెంచి, పని ఒత్తిడిని తగ్గిస్తాయి. వచ్చే క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అశోక రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గోపినాథ్ రెడ్డి, కోశాధికారి రూప్‌చాంద్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి దిలీప్, తిరుపతి కలెక్టరేట్ శాఖ అధ్యక్షుడు భాస్కర్ పాల్గొన్నారు.

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యం

విద్యుత్ ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన - ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ను తగ్గించండి

విద్యుత్తు బకాయిల వసూలుకు ప్రాధాన్యం - వినియోగదారుల సేవల్లో అలసత్వం వద్దుసమీక్షా సమావేశంలో సిఎండి శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ పరిధిలో మొట్టమొదటిసారిగా చీఫ్ ఇంజనీర్ స్థాయి నుంచి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి వరకు హాజరైన అధికారులతో సిఎండి శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన, సత్వర సేవలను అందించాలన్నారు. విద్యుత్ అంతరాయాలపై సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు మానవత్వంతో మనస్ఫూర్తిగా సంతృప్తికరమైన సేవలందించాలని కోరారు. వినియోగదారుల సేవల్లో అలసత్వాన్ని దరి చేరనీయవద్దని హెచ్చరించారు. డయల్ యువర్ సిఎండి కార్యక్రమంలో సిబ్బంది అందిస్తున్న సేవలపై ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ తరహా ఫిర్యాదులను తగ్గించేందుకు సిబ్బంది వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. సంస్థ పరిధిలో నెల్లూరు సర్కిల్లోని నెల్లూరు రూరల్, ఆత్మకూరు, కావలి డివిజన్లలో గతనెల 33కెవి ఫీడర్ ట్రిప్పింగ్స్, అలాగే పీలేరు, పుంగనూరు, కావలి, గూడూరు, తిరుపతి రూరల్ డివిజన్లలో ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా నమోదయ్యాయని, వాటిని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెలా ఈ అంశాలను సమీక్షిస్తామని, పురోగతి లేనట్లయితే సంబంధిత అధికారులను చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు అటు సిబ్బందికి, ఇటు వినియోగదారులకు విస్తృత అవగాహనను పెంపొందించాలని సూచించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా వుండాలని, వర్షం కురిసే సందర్భాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదనే అంశాలపై వినియోగదారులకు అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ పొలాల్లో లూజు లైన్లను గుర్తించినట్లయితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారుల్లో చైతన్యవంతం కల్పించాలని కోరారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్ని కేటగిరీల సర్వీసులను సకాలంలో విడుదల చేయాలని సూచించారు. 11కెవి ఫీడర్లకు, డిటిఆర్ లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంస్థ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్యూర్స్ ను తగ్గించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మతుకు గురైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా వున్నట్లయితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సంస్థ పరిధిలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఎపిఎస్ పిడిసిఎల్ మొబైల్ యాప్ ను సరళతరంగా వుండే విధంగా అభివృద్ధి చేశామని, ఈ అంశంపై వినియోగదారుల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వినియోగదారులు ప్లేస్టోర్ ద్వారా మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని తెలిపారు. విద్యుత్ సర్వీసులకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్బోట్ నంబరు: 91333 31912తో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్(టెక్నికల్ అండ్ హెచ్ఆర్డి)కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామమోహన రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, పి. హెచ్. జానకిరామ్, కె.ఆది శేషయ్య, ఎన్. శోభా వాలెం టీనా, ఎం.ఉమాపతి, ఎం.మురళీ కుమార్, పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, సురేంద్ర రావు, మురళీధర్, రాజశేఖర్‌రెడ్డి, విజయన్, చక్రపాణి, భాస్కర్ రెడ్డి, మోజెస్, శ్రీనివాసులు, జగదీష్, సూపరింటెండింగ్ ఇంజనీర్/సివిల్ డి. తిరుమలరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు రమణ, ఇస్మాయిల్ అహ్మద్, శేషాద్రి శేఖర్, ప్రదీప్ కుమార్, సంపత్ కుమార్, సుధాకర్, రాఘవేంద్ర, చంద్రశేఖర్ రావు, ఈశ్వర్ రెడ్డిలతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్‌అకౌంట్స్‌ఆఫీసర్లుతదితరులుఅధికారులుపాల్గొన్నారు.

అపోలోలో "ఏఐ ఇన్ హెల్త్‌కేర్" మాడ్యూల్ ప్రారంభం

వైద్య విద్యలో నూతన దిశగా అపోలో అడుగు

విశాలాంధ్ర - చిత్తూరు : వైద్యరంగ భవిష్యత్తు కృత్రిమ మేధస్సు దిశగా పయనిస్తున్న ఈ సమయంలో ది అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్), చిత్తూరు వైద్య విద్యలో కొత్త దశకు నాంది పలికింది. 2025 బ్యాచ్ వైద్య విద్యార్థుల కోసం 'ఏఐ ఇన్ హెల్త్‌కేర్' పేరుతో ప్రత్యేక మాడ్యూల్‌ను ప్రారంభించింది. స్థానిక మురకంబట్టులోని ఏఐఎంఎస్ఆర్ పరిపాలన భవనంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సాంగీతా రెడ్డి వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ... "కృత్రిమ మేధస్సు ఆధారిత ఆరోగ్య సంరక్షణ వేగంగా విస్తరిస్తోంది. ఈ పరిణామానికి నాయకత్వం వహించడం అపోలో లక్ష్యం" అని ఆమె అన్నారు. మైక్రోసాఫ్ట్‌తో కలిసి డిసెంబర్‌లో 'డాక్టర్ కో-పైలెట్' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించిన ఆమె, ఇది వైద్యుల క్లీనికల్ నిర్ణయాలను వేగంగా, ఖచ్చితంగా తీసుకునేందుకు దోహదం చేస్తుందని తెలిపారు. "భారతదేశం వంటి దేశంలో సుస్థిర ఆరోగ్య సంరక్షణకు డేటా ఆధారిత నిర్ణయాలు, టెక్నాలజీ విస్తరణ అత్యవసరమని, త్వరలో రెండు కొత్త క్యాన్సర్ గుర్తింపు కేంద్రాలు కూడా ప్రారంభించనున్నాం," అని పేర్కొన్నారు. ది అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ భట్ మాట్లాడుతూ, "అపోలో ఎల్లప్పుడూ విద్యా నాణ్యత, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తుంది. ఏఐ ఇన్ హెల్త్‌కేర్ మాడ్యూల్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టి, డేటా ఆధారిత నిర్ణయ సామర్థ్యం, రోగి సంరక్షణలో సమర్థత పెరుగుతాయి" అని అన్నారు. మెడికల్ సైన్స్ అనేది ఖచ్చితమైన శాస్త్రం కాదని.. ప్రతి రోగి స్థితి, జన్యు సంబంధాలను బట్టి చికిత్స మారుతుంటుంది. విద్యార్థులు ఏఐని అర్థం చేసుకుని దాన్ని సృజనాత్మకంగా ఉపయోగించాలి" అని సూచించారు. అపోలో హాస్పిటల్స్ సీఈఓ శివరామకృష్ణన్ వి., వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ ఏఐ భవిష్యత్తును నిర్వచించే శక్తి. ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. మైక్రోసాఫ్ట్ కూడా పోర్చుగల్ దేశంలో బహుళ బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. ఇది ఏఐ ప్రభావం ఎంత విస్తృతమో తెలియజేస్తుంది," అని ఆయన అన్నారు. వైద్యులు, ఏఐ కలసి పనిచేస్తే ఆరోగ్య సేవలు మరింత ఖచ్చితమైనవి, వేగవంతమైనవి అవుతాయి. భవిష్యత్తులో మెడిసిన్‌తో పాటు నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్సెస్ తదితర విభాగాల్లో కూడా ఏఐ మాడ్యూల్‌లను ప్రవేశపెట్టనున్నాం," అని ఆయన వెల్లడించారుఈ కార్యక్రమంలో అపోలో చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అశీష్ శర్మ, డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసోసియేట్ డీన్లు డా. రమ్యా రామకృష్ణన్, డా. ఉషా అదిగా, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం " పై మొదటి లెక్చర్ ప్రారంభమైంది.